# "ఎదురీత"

## —జీడిగుంట రామచంద్రరావు

"ఈ వేళైనా కాస్త ముందువస్తారా? లేకపోతే రోజూలాగే చేస్తారా" అడిగింది కమల ఆఫీసు కెళ్ళబోతున్న భర్త నుద్దేశించి.

ఆవేళ ఆమె పుట్టినరోజు సాయంత్రం భర్తతో అలా ఏ సినిమాకో లేక పార్కుకో వెళ్ళాలని ఆమె కోరిక.

"చూడు కమలా–మన పెళ్ళయిన తరువాత యీ ఆర్నెల్లలోనూ ఎన్ని సార్లు చెప్పాను నీకు, సాయంత్రం అయిదుగంటలకే ఇంటికివచ్చి కూర్చోవడం నాపద్ధతి కాదని మాటి మాటికీ నన్నెందుకు విసిగిస్తావ్? నా ప్రోగ్రామ్ ఏ పరిస్థితుల్లోనూ మారదూ– మారటానికి వీల్లేదు. అసలు నువ్వు కాపురానికి వచ్చిన మొదటిరోజునే చెప్పాను నాస్నేహితుల్ని ఏమైనాసరే వదులుకోలేనని...", చిరాకుగా వచ్చింది సమాధానం మూర్తినుంచి.

"రోజూ నేనేమన్నా మిమ్మల్ని అడ్డుపెడ్తున్నానా? అన్ని బాధలూ దిగమింగుకొని చచ్చినట్లు పడుండటం లేదూ! కనీసం పుట్టినరోజునాడైనా భర్త సాన్నిధ్యంలో గడుపుదామనుకోవడం తప్పా చెప్పండి?"—కమలకు దుఃఖం ఆగటంలేదు.

"పుట్టినరోజే కాదు, ఇంకోరోజైనా సరే. చక్కటి సాయంత్రాన్ని చేతులారా నాశనం చేసుకోవడం నాకిష్టం ఉండదు నీకోసం, నా స్నేహితుల కెన్నడూ ద్రోహంచేయలేను. అది మాత్రం గుర్తుంచుకో. నా స్వేచ్ఛకు అడ్డురావడానికి ప్రయత్నించకెప్పుడూ అయినా ఒకటడుగుతా ఏం, నా స్నేహితులకు మాత్రం సంసారాలు లేవూ? వాళ్ళ భార్యలు మొగుళ్ళను ఇంట్లోనే పడుండాలని నీలా వేపించుకుతింటున్నారా? నీవొక్కదానివే ఇలా తయారయ్యావేం ఖర్మకాకపోతే..."

"పెళ్ళాం అంటే అంత నిర్లక్ష్యమైనపుడు అసలు పెళ్ళే చేసుకోకుండా ఉండవలసింది." కమల ఉక్రోషంతో ఏడ్చేసింది.

"నోర్ముయ్–వెధవ వాగుడు వాగకు. అసలు మీ ఆడవాళ్ళకు అలుసిస్తే మనుషులుకారు. పెళ్ళి చేసుకొన్నంతమాత్రాన మొగుడు ఎప్పుడూ కనుసన్నలలో మెలగాలన్న దురాశతప్పితే అయ్యో మగవాడికి ఇంటి బాధ్యత ఒక్కటేకాదు– బయటకూడా చాలా బాధ్యతలుంటాయి అన్న జ్ఞానం ఉండదు. అసలు వంటింటి కుందేళ్ళు మీకేం తెలుస్తాయి, మీ మోహం, మగవాళ్ళ సర్దాలూ, అభిరుచులూ, ఎంతసేపూ ఏదో వంకన సతాయించడం తప్ప. పెళ్ళి లోపాలు, స్వేచ్ఛనంతా చంపుకొని ఆఫీసూ–ఇల్లేలోకం అంటూ తిరిగే మొగవాడెక్కడైనా ఉండి ఉంటే, వాడ్ని నేను అసహ్యించుకొన్నంతగా ఎవరూ అసహ్యించుకోరేమో! అంత యూస్‌లెస్ బ్రతుకు బ్రతకడం ఎందుకు, ఈ గొడవలో నాకు సైమయిపోతోంది వన్నవస రంగా విసిగించక సాయంత్రం ఏ షాపింగ్‌కైనా వెళ్ళేటట్లయితే వెళ్ళు. వందరూపాయల నోటు ఇక్కడ పెడ్తున్నాను," అంటూ పర్సులోంచి వంద రూపాయల నోటు తీసి టేబులుమీద పెట్టి, పోర్టికోలో పార్కు చేసిన స్కూటర్ స్టార్ట్ చేసాడు మూర్తి.

కమల మనస్సు అనిర్వచనీయమైన ఆవేదనతో క్రుంగిపోయింది. భర్త సన్నిధిలో తరించాలనుకొనే స్త్రీ, ఆ భర్తకు తనంటే లక్ష్యంలేదని తెలిసినపుడు, ఆవేదన చెందటంలో ఆశ్చర్యం ఏముంది? రోజూ రాత్రి పది దాటితే కానీ భర్త ఇల్లు చేరడు. బిక్కు బిక్కుమంటూ తనొక్కతే ఎదురుచూస్తూ అలా గంటలకు గంటలు గడపాలి. ఎన్నోసార్లు భర్తను బ్రతిమాలుకుంది తను ఒంటరిగా అలా ఇంట్లో ఉండలేనని, ఆఫీసుకాగానే ఇంటికివచ్చి పాదాచర్య భాగ్యం కల్గించమనినూ. కాని ప్రయోజనం మాత్రం శూన్యం. కనీసం పుట్టినరోజునాడైనా తన కోర్క భర్త మన్నిస్తాడని తలంచిన ఆమెకు తీరని ఆశాభంగం అయింది.

★ ★ ★

మూర్తి, రామం, వెంకట్రావు ఒకటో తరగతినుంచి యమ్. ఏ. వరకూ కూడా క్లాస్ మేట్సే. అమలాపురంలో ముగ్గురి ఇళ్ళూ ప్రక్క ప్రక్కనే ఉండేవి. ప్రొద్దున్న లేచినప్పట్నుంచి, రాత్రి పడుకొనేదాకా ఒకర్ని విడిచి ఒకళ్ళు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండలేనంత స్నేహం వాళ్ళది. చెట్టా పట్టా వేసుకొని ఎక్కడకు పోయినా త్రిమూర్తుల్లా కలసి పోతూండేవాళ్ళు. స్కూల్లో, కాలేజీలో కూడా ప్రక్క ప్రక్కనే కూర్చొనేవాళ్ళు.

(1–వ పుటలో)

## "ఎదురీత"

(8వ పుట నుండి)

ఇంక తలపలు వస్తే వీళ్ళకు పట్ట పగ్గాలు లేవన్నమాటే. ముగ్గురూ ఇళ్ళు పట్టకుండా ఆగమ్మ కాకుల్లాగ రోడ్ల వెంబడి తిరుగుతూ భోజనం వేళకు మట్టుకు ఇంటికి చేరుకొనేవాళ్ళు. అప్పటికీ తండ్రులు అడపాతడపా కేకలేస్తూనే ఉండేవాళ్ళు అలా అడ్డగాడిదల్లాగ తిరగకపోతే బుద్ధిగా చదువుకోరాదాఅని అయితే ఆ కేకలకు పెద్దగా ఫలితం ఉండేది కాదు

కానీ వీళ్ళ దగ్గరకూడా ఒక సుగుణం లేకపోలేదు. ఎంత తిరుగుబోతులయినా దేముడిచ్చిన బుఱ్ఱ ఉండబట్టి ప్రతీ పరీక్షా సునాయాసంగా ప్యాసైపోతూ, పెద్దవాళ్ళదగ్గర్నుంచి అక్షింతలు గింజలు లేకుండా తప్పించుకుపోవడమే ఆ సుగుణం.

వీళ్ళు ఎంత బాధ్యత లేకుండా తిరిగేవాళ్ళో ఇలా ఉత్త మాటలతో చెప్పేకంటే ఒక ఉదాహరణ చెప్పినట్లయితే బాగా అర్ధమవుతుంది. బి. ఏ ఫైనలియరు పరీక్షలు వ్రాసేయగానే. ఒక ఆదివారం ప్రొద్దున్న రాజమండ్రీ వెళ్ళొస్తామని ఇళ్ళలో చెప్పి బయలుదేరారు ముగ్గురూ తలో రెండుజతల బట్టలతో అంతే! వారం రోజులయినా వీళ్ళ అతీ, గతీ లేదు. మొదటి రెండు రోజులూ వాళ్ళే వస్తారులే అని సరిపెట్టుకున్నా, వారం దాటినా రాకపోయేసరికి ఇంట్లోవాళ్ళు ఖంగారు పడిపోయారు. వెంటనే ప్రయాణమై వెళ్ళి, రాజమండ్రీ అంతా గాలించి, ఫలితం కన్పించక, ఇంకా ఖంగారెక్కువై పోయి, పేపర్లో "కన్పడుటలేదు" అన్న ప్రకటనకూడా ఇచ్చివచ్చేసారు పుట్టెడు దుఃఖంతో. ఇళ్ళకు చేరేసరికి ఉత్తరాలు వచ్చిఉన్నాయ్ సుపుత్రులదగ్గర్నుంచి, "అనుకోకుండా కాశ్మీర్ వెళ్ళిపోయాం ఖంగారు పడనవసరంలేదు. ఇంకో వారంలో తిరిగొస్తాం. ఖర్చులకు రెండొందలు రూపాయలు అర్జెంటుగా యీ ఎడ్రస్‌కు పంపండి," అంటూ అటువంటి ప్రబుద్ధులు వీళ్ళు.

ముగ్గురూ బి. ఏ సెకండ్ క్లాసులో ప్యాసయ్యారు ముగ్గుర్నీ మళ్ళీ ఒక చోటే చేరుస్తే, వీళ్ళకు అసుప్పా, అజ్జా అసలే ఉండదని, తండ్రులు దగ్గర కూర్చొని, యమ్. ఏలో సీటుకోసం వేరు. వేరు యూనివర్శిటీలకు అంటే ఒక యూనివర్శిటీకి, ఇంకో యూనివర్శిటీకి కనీసం రెండు మూడొందలు కిలోమీటర్లైనా దూరం ఉండేటట్లు చూసుకొని మరీ అప్లికేషను పెట్టించారు వీళ్ళుమాత్రం అప్లికేషన్లు తండ్రులకు తెలియకుండా ఆంధ్రా యూనివర్శిటికి ముగ్గురి అప్లికేషన్లూ చేరేటట్లు చూసుకొన్నారు, ఎలాగైనా వాల్తేరులో కలిసే మకాం వేయాలని.

అప్లయిచేసిన ప్రతి యూనివర్శిటీలోనూ సీటు వచ్చింది. ముగ్గురూ ముందు ఏమీ చెప్పకుండా, వాల్తేరులో చేరిపోయి, అప్పుడు ఇళ్ళకు ఉత్తరాలు వ్రాస్తారు, "తమ ముగ్గుర్నీ విడదీయటానికి ప్రయత్నించడం మహాపాపం అనీ, అటువంటి పాపం ఇంకెప్పుడూ చేయొద్దని, "ఇన్నాళ్ళకు వీళ్ళను సరి అయిన పద్ధతిలో పెట్టాము" అన్న ధీమాతో అరుగుమీద చేరి హుషారుగా పరాచికాలు అడుకొంటున్న తండ్రులకు పోస్టుమేన్ యీ శుభవర్తమానం అందజేసాడు...

అదేమి ఆశ్చర్యమోకానీ, యమ్.ఏ జయప్రదంగా ముగిసిన తరువాత ముగ్గురికీ హైదరాబాదులోనే ఉద్యోగాలు దొరికాయి. మూర్తి ఒక ప్రయివేటు కంపెనీలో ఆఫీసర్ మిగిలిన ఇద్దరూ కాలేజీలో లెక్చరర్లు. తమ అదృష్టాన్ని అభినందించుకొంటూ, నారాయణగూడాలో ఒక విశాలమైన గది తీసుకొని మకాం పెట్టారు.

సాయంత్రం అయిదున్నర అవగానే వీళ్ళ కార్యక్రమం ఆరంభమయ్యేది. హైదరాబాద్ మహానగరంలో వీళ్ళకు కాలక్షేపానికి లోటేముందికనక!... క్లబ్బూ, సినిమా, పబ్లిక్ గార్డెన్సూ, నౌబత్‌పహాడ్, రవీంద్రభారతి, టాంక్ బండ్. ఇలా ఎన్నో ఎంగేజ్‌మెంట్సు. ఒక్కొక్కరోజు ఇద్దరు, ముగ్గురు బయటి స్నేహితుల్ని కలుపుకొని పేక వేసేసేవాడు. రాత్రి రెండూ, మూడూ కూడా తెలిసేదికాదు. రెండు, మూడు సంవత్సరాలు ఇలా ఏబాధ్యతా లేకుండా హాయిగా గడిపేసారు. బ్రహ్మచర్యంలో ఉన్న ఆనందం పూర్తిగా చవిచూసారు ముగ్గురూ.

"బ్రహ్మచారి ముదిరినా, బెండకాయ ముదిరినా." అన్న సామెతలా, వీళ్ళను ఇలా గాలికి అదిలేస్తే ఎందుకూ పనికిరారన్న భయంలో వీళ్ళ తల్లిదండ్రులు మాత్రం. యీ రెండు, మూడేళ్ళలోనూ ఊరికే కూర్చోక, "పెళ్లి చేసుకో. మంచి సంబంధాలు వస్తున్నాయి." అని సతాయిస్తూ, ఊపిరి సలపకుండా చేస్తూనే ఉండేవాళ్ళు రాను, రాను యీసతాయింపు పడలేకా, పైగా ఇన్నేళ్ల బ్రహ్మచర్యం తరువాత, వైవాహికజీవితం ఎలా ఉంటుందో అన్న ఉత్సుకతతోనూ, మంచి సంబంధం అయినట్లయితే పెళ్లి చేసుకోవడానికి పెద్దగా అభ్యంతరం లేదని సూచించారు తల్లిదండ్రులకు.

అయితే మూర్తి మట్టుకు సీరియస్‌గా వార్నింగ్ ఇవ్వనే ఇచ్చాడు మిగిలిన ఇద్దరికీ

"ఒరేయ్ బడుద్ధాయిలూ — పెళ్ళిళ్ళు చేసుకొని ఇరువైనాలుగు గటంలూ పెళ్ళాల కొంగుపట్టుకొని తిరుగుదాం అని మురిసిపోతున్నారేమో—చంపేస్తాను. అలాంటి పిచ్చి వేషాలు వేశారంటే— పెళ్లయినంతమాత్రాన, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అన్నీ నష్టేట్లోకలిపి, సాయంత్రం అయిదుగంటలకే ఇంటికేడవక్కర్లేదు... చెప్తున్నా జాగ్రత్తగా వినండి. ఇప్పటిదాకా ఎలాగో, ఇకముందుకూడా మన కార్యక్రమాలు నిర్విఘ్నంగా కొనసాగాలి. రాత్రి పదయితే కానీ ఎవ్వడూ ఇల్లుపేరత్తడానికి వీల్లేదు. ఇప్పుడు ఎంత ఎంజాయ్ చేస్తున్నామూ అప్పుడుకూడా ఇంతకు ఏమాత్రం తక్కువకాకుండా ఎంజాయ్ చేయాలి. సంసారంపెట్టగానే పెళ్ళానికి మొదటిరోజునే కుండబ్రద్దలు కొట్టినట్లు చెప్పేయాలి. మన కార్యక్రమాలకు ఎట్టి పరిస్థితుల్లోను అడ్డంరావడానికి వీల్లేదని... అంతేకాని చవటదద్దమ్మల్లా పెళ్లాన్ని చూడగానే ఐసైపోయి "బ్బె బ్బెబ్బే" అన్నారంటే చీరేస్తాను. నాకసలే జాలి తక్కువ,"—

"చాల్లేవోయ్ పెద్దచెప్పొచ్చావ్— ముందు నీ విషయంల్లో నువ్వు జాగ్రత్తగా అఘోరించు మే మెల్లా మసులుకోవాలో మాకు తెలుసు" అని హామీ ఇచ్చారు రామం, వెంకట్రావు ముక్తకంఠంతో

ముగ్గురూ ఒకనెల అటూ ఇటూగా పెళ్ళిళ్ళు చేసుకొని కాపరాలుపెట్టారు. అయితే సాయంత్రంపూలు కలుసుకోడానికి వీలుగా మునుపున్న గదిని మాట్లుకు ఇంకా తమ క్రిందే ఉంచుకున్నారు. ముగ్గురూ. కార్యక్రమం యథారీతిగా కొనసాగుతూనేఉన్నాయి. రామం వెంకట్రావు ఒక్కొక్కరోజు కొంత నిరుత్సాహంగా ఉన్నట్లు కన్పడ్తూ ఉండేవాళ్ళు. మూర్తి అది గమనించి ఇద్దర్నీ ఎడా పెడా చివాట్లు పెట్టి, పరిస్థితిని అదుపులోకి తెచ్చేవాడు.

X X X

సాయంత్రం అయిదుంపావు అవగానే మూర్తి ఆఫీసునుంచి బయట స్కూటర్ అధిరోహించాడు. స్నేహితుల్ని కలవడానికి.

"పోనీ యీవేళ ఒక్కరోజూ ఇంటికివెళ్ళి శ్రీమతితో ఏ సినిమాకైనా పోదామా! —పాపం పుట్టిన రోజునాడైనా తనతో గడపాలని సర్దా పడుతోందికదా!" అన్న ఆలోచన ఎందుకో అతని హృదయాంతరాళాల్లో తళుక్కున మెరిసింది. సరే, కానీయ్ అనుకొని స్కూటరుని ఇంటివైపుకు త్రిప్పి, పది గజాలు పోనిచ్చాడు. అంతే-కర్తవ్యం ఒక్కసారిగా గుర్తుకొచ్చింది.

"ఛీ—ఎంత తెలివితక్కువ ఆలోచన వచ్చింది! ఇలా చేస్తే రామం, వెంకట్రావులదగ్గర తన పరువేమైనా నిలుస్తుందా! తనే కదా వాళ్ళను శాసించింది. ఇలాంటి పిచ్చివేషాలు వెయ్యొద్దని...ఇంకానయం తొందరపడి ఇంటికి పోయాను కాదు", సిగ్గుపడుతూ స్కూటర్ను వెనక్కు త్రిప్పి నారాయణగూడా వైపు పరిగెత్తించాడు.

రూమ్కు తాళంవేసుంది.

"ఇదేమిటి చెప్మా-రోజూ వీళ్ళిద్దరూ యీ టైముకు వచ్చేసేవాళ్ళేనే! ఈ వేళ ఎందుకురాలేదో అనుకుంటూ స్కూటర్ పార్కు చేసి మెట్లు ఎక్కాడు మూర్తి. తలుపు తాళంలో ఏదో కాగితం ఉండచుట్టి పెట్టివుంది. ఏమిటిది అని అనుమానంగా విప్పి చూసాడు.

"డియర్ మూర్తి— మా అత్తగారు యీ వేళ ఆరుగంటల ఎక్స్ప్రెస్లో వస్తున్నారని వైరొచ్చింది. ఆవిడను రిసీవ్ చేసుకోడానికి సికింద్రాబాదు స్టేషన్కు పోతున్నాను. తప్పనిసరి పని ఇది. మరి సమావేశానికి రావటానికి కుదరల్లేదు ఏమీ అనుకోకే...నా భయం అంతా నీ గురించే వెంకట్రావుగాడు ఏమీ అనుకోడు, అంతవరకు ఖచ్చితంగా చెప్పగలను...ఓకే రేవు కలుద్దాం."— ఇట్లు, రామం.

"నీ అత్తగారు, నువ్వు గంగలో దూకండిరా అని సిగ్గులేకపోతేసరి- అత్తగారొస్తోందిట—అందుకని స్టేషనుకు పోతున్నాట్ట. అంట్లవెధవ అసలు వీడివ్యవహారం తను రెండు మూడు నెలలనుంచీ కనిపెడ్తూనే వున్నాను. ఏందుకొచ్చిన గొడవరా బాబూ ఇది అనుకొన్నట్లు ముఖం పీడూనూ— ఏ మాట కా మాట పాపం వెంకట్రావు వీడికంటే వెయ్యిరెట్లు నయం. వాడికి కాస్త సిన్సియారిటి ఉంది. మాటమీద నిలబడాలని",—మూర్తి నిప్పుతొక్కిన కోతిలాగ ఎగిరిపడ్తున్నాడు. వాకిట్లో ఏదో కారు ఆగినచప్పుడయి, వెనక్కి తిరిగి చూసాడు...టాక్సీ... విండోలోంచి వెంకట్రావు బయటకి తొంగి చూస్తున్నాడు. తన వైపు ప్రక్కనే వాడి శ్రీమతి చిలకలా అలంకరించుకొని కూర్చొని ఉంది.

"సారీ గురూ! ఈ వేళ నేను రావడంలేను రామకృష్ణ 70 యమ్. యమ్. లో ప్రోగ్రామ్

పడింది అనుకోకుండా డోంట్ థింక్ అదర్ వైజ్-ఇలా కల్లెక్టు చేయక మరి. రేపు చెప్తాగా అసలు విషయం- పోనీ యూ యోర్ డ్రైవర్-టైము అక్కైలేదు. వెంకట్రావు మాటలు పిడుగులుకంటే ఎక్కువగా తోచాయి మూర్తికి

"ఛీ- యూజ్ లెస్ ఫెలో"- అన్న మాట నోట్లోంచి రాబోయింది.

మూర్తికి మతిపోయినట్లయింది.

"వెధవలు- వీళ్ళను నమ్ముకొని తనను తాను మోసం చేసుకొన్నాడు ఇన్నాళ్ళు...ఓక విధంగా ఆలోచిస్తే వీళ్ళు తనకు మేలే చేసారేమో? లోక ధర్మాన్ని విస్మరించి. కట్టుకొన్న భార్యను అలక్ష్యపరచి, ఇలా స్నేహితులతో తిరుగుతూ పటికెడు.రీదటానికి ప్రయత్నించాడు తను ఇన్నాళ్ళూ ఆ ప్రవాహావు వరవడికి కొట్టుకుపోకమునుపే వీళ్ళు తనకళ్ళు తెరిపించి గట్టునపడేసారు. వాళ్ళిద్దరూ తెలివిగానే ప్రవర్తించారు. తానే ఫూల్—".

టైము చూసుకొన్నాడు అయిదుంముప్పావు అయింది, త్వరగా వెళ్తె సినీమాకు అందుకోవచ్చు. ఇంక ఆలస్యం చేయకుండా స్కూటర్ ను వెనక్కు త్రిప్పి శరవేగంగా ఇంటివైపుకు పోనిచ్చాడు మూర్తి. ★

## ప్రకటన

మః రాః శ్రీ విశాఖపట్నం
సబుజడ్జి వారి కోర్టులో

O. S. No. 182/1969
E. P. No. 271 of 1971

Between: -

పి సారాయణమ్మ...D. Hr.

And

1. వేగి నూకాలమ్మ

3. వేగి ఎరికమ్మ ...J. Rs,

యీ నెంబరు D.Hr. కు బాకీ వున్న డిక్రీ పైకం వగయిరాలు రాబట్టే నిమిత్తం J.Ds. తాః స్థిరాస్తులు తేది 30-8-1972 ఉదయం 11 గంటల లగాయితు సాయంత్రం 5 గంటలవరకు వేలం కాబడను. పాడేవారు వున్న యెడల ఆనాటి వచ్చి పాడుకోవలెను.

### షెడ్యూలు

విశాఖపట్నం జిల్లా యలమంచిలి తాలూకా పటికొపాళిక గ్రామములో నెం. 428 రు పట్టా తాలూకు జిరాయితీ పల్లం సర్వే నెం 194-1 లో య 4-56 ట్లులో (1-846 హెక్టార్లు) యిడి వరలో ప్రతివాది కనకబోయిన అప్పన్నకు విక్రయించిన భూమిగాక మిగిలిన ప్రతివాది తాలూకు య 3-81 ట్లు (1-542 హెక్టార్లు) కు హద్దులు:—

1 తూర్పు: ప్రతివాది తాలూకును వేగి అదినారాయణ తాలూకు భూమి.

2 దక్షిణం: నగిరెడ్డి గోవింద భూమి

3. పడమర: కాలువయున్ను కనకబోయిన అప్పన్న తాలూకు మిగతా భూమిన్ని.

4. ఉత్తరం; మళ్ళ పైడమ్మ తాలూక భూమిన్ని, రోడ్డున్ను భూమి మొత్తం 3-81 ట్లు లేక 0-542 హెక్టార్లు కిమ్మత్తు సుమారు మీః 10 000 -లు

ఎమ్. కె. శీతారామయ్య
D Hr. తః అడ్వొకేటు

## ప్రకటన

మహారాజశ్రీ విజయనగరం
డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No: 227 of 1971

పి. వి. రత్నం — వాది

Vs.

పి. రంగనాధరాజు, అనదర్.

ఎదిరి

To

డి2. చిత్తుమూరి రమణారెడ్డి S/o రామిరెడ్డి దేవర మాడుగుల వైజాగ్ జిల్లా. ... ప్రతివాది

వాది దావా పరిహార నిమిత్తము మీ మీద వ్యాజ్యము తెచ్చినందువల్ల సదరు దావాకు ప్రత్యుత్తరము చెప్ప గలందులకు 1972 వ సంః 4వ నెల 22వ తారీఖున పగలు 11 గంటలకు ఈకోర్టులో హాజరయ్యేటట్లు యిందు వల్ల మీకు ఆజ్ఞాపించడమైనది.

S. Satyanarayana Murty
Advocate for Plaintiff

## ప్రకటన

మః రాః శ్రీ తెనాలి డిస్ట్రిక్టు
మునసబు కోర్టులో

O. S. No 399 of 71

యలవర్తి వెంకటనరసయ్య ... వాది

ఎదిరి

To

2. ఆలపాటి బసవయ్య వగైరా ... ప్రతివాద్లు

వాది నీ మీదను నీ తండ్రిమీదను 579-85ను NP ల్కు దావా చేసి 3 పర్యాయములు నోటీసులు చేయించినను మీరు నోటీసులు తీసికొనక ఎవేడ్ చేయుచున్నందున పేపరులో ప్రచురించమని 19-4 72 కి వాయిదా వేసినారు. అలా వాయిదా రోజు ఉదయం 11 గంటలకు హాజరు కానిచో నిన్ను ఎక్సుపార్టు చేసి వాద్కి డిక్రీ యిచ్చెదరు.

A, Ramasubba Rao
Advocate
Plaintiff